## ఇండియా , ఆస్ట్రేలియా హైఓల్టేజ్ మ్యాచ్..
# రద్దయితే ఫైనల్లో మనమే..!





**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీ తుది దశకు చేరుకుంది. ఇప్పటికే గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు ముగియగా.. మంగళ, బుధవారాల్లో సెమీ ఫైనల్ పోరు జరగనుంది. మంగళవారం(మార్చి 04) మొదటి సెమీఫైనల్లో భారత్, ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం అతిథ్యమివ్వనున్న ఈ మ్యాచ్ మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఇప్పటికే ఈ టోర్నీలో మూడు మ్యాచ్‌లు(ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్ , బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా) వర్షార్పణం అయ్యాయి. దాంతో భారత్, ఆస్ట్రేలియా మ్యాచ్ వర్షం కారణంగా రద్దయితే పరిస్థితి ఏంటనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రద్దయితే ఎవరికి లాభం..? రిజర్వ్ డే ఉందా, లేదా..? అనేది చూద్దాం..

**రిజర్వ్ డే..**

చాంపియన్స్ ట్రోఫీలో సెమీఫైనల్ మ్యాచ్‌లకు రిజర్వ్ డే కేటాయించారు. అందువల్ల మ్యాచ్ రోజు వర్షార్పణం అయినా.. ఆ మరుసటి రోజు మ్యాచ్ నిర్వహిస్తారు. మార్చి 4న జరిగే మొదటి సెమీఫైనల్‌కు మార్చి 5న రిజర్వ్ డే ఉంది. అలాగే, మార్చి 5న జరగనున్న రెండవ సెమీఫైనల్‌కు మార్చి 6న రిజర్వ్ డే ఉంది.

**5 గంటలు అదనపు టైమ్..**

భార, ఆస్ట్రేలియా మ్యాచ్ దుబాయ్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌కు వరుణుడు అడ్డుపడే అవకాశాలు దాదాపు లేవు. ఒకవేళ వర్షం అంతరాయం కలిగించినా.. అదే రోజు మ్యాచ్ పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తారు. అందుకు ఐదు గంటల ఆదనపు సమయం కూడా ఉంది. బుధవారం తెల్లవారుజామున 2 గంటల సమయం వేచి చూస్తారు. ఒకవేళ అది సాధ్యం కాకపోతే, రిజర్వ్ డే రోజు మ్యాచ్ ఆగిపోయిన దగ్గర నుంచి తిరిగి ప్రారంభమవుతుంది.

**రెండో జట్టు 25 ఓవర్లు ఆడితేనే ఫలితం..**

నాకౌట్ మ్యాచ్‌ల్లో DLS పద్ధతి ద్వారా ఫలితం నిర్ణయించడాన్ని 20 ఓవర్ల నుండి 25 ఓవర్లకు పెంచారు. అనగా, మొదట ఒక జట్టు బ్యాటింగ్ పూర్తై.. రెండవ స్థానంలో బ్యాటింగ్ చేసే జట్టు కనీసం 25 ఓవర్లు పూర్తి చేసి ఉండాలి. అప్పుడే DLS పద్ధతిలో ఫలితం నిర్ణయిస్తారు.

ఒకవేళ రిజర్వ్ డే రోజున కూడా మ్యాచ్ పూర్తి కాకపోతే, గ్రూప్ దశలో పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టు ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. అదే జరిగితే టీమిండియా.. ఫైనల్లో అడుగు పెడుతుంది. ఇదీ ఒకందుకు మనకు మంచిదే.

## ప్లేయింగ్ 11లో వరుణ్,మెక్‌గుర్క్.. భారత్, ఆస్ట్రేలియా తుది జట్టు ఇదే!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగబోయే సూపర్ సెమీస్ ఫైట్ కు రంగం సిద్ధమైంది. మంగళవారం (మార్చి 4) భారత్, ఆస్ట్రేలియా జట్లు దుబాయ్ వేదికగా తొలి సెమీ ఫైనల్లో తలపడనున్నాయి. మరి కొన్ని గంటల్లో ఫైనల్ బెర్త్ కోసం ఇరు జట్లు అమీ తుమీ తేల్చుకునేందుకు సై అంటున్నాయి. దుబాయ్ వేదికగా జరగనున్న ఈ మెగా సమరంలో రోహిత్ సేన ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. భారత కాలమాన ప్రకారం మ్యాచ్ మంగళవారం మధ్యాహ్నం 2:30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్ లో టీమిండియా ప్లేయింగ్ 11 ఎలా ఉండబోతుందో ఇప్పుడు చూద్దాం. తొలి రెండు మ్యాచుల్లో ముగ్గురు స్పిన్నర్లతో ఆడిన భారత్.. అనూహ్యంగా కివీస్‌పై నలుగురిని రంగంలోకి దింపి మంచి ఫలితం సాధించింది. ఇందులో ఇద్దరు స్పిన్ ఆల్‌రౌండర్లు కాగా.. మరో ఇద్దరు స్పెషలిస్ట్ స్పిన్నర్లు. ఇదే జట్టును ఆస్ట్రేలియాతో జరిగే సెమీఫైనల్లో బరిలోకి దింపొచ్చు. న్యూజిలాండ్ పై వరుణ్ చక్రవర్తి ఐదు వికెట్లు పడగొట్టాడు. దాంతో, అతన్ని తప్పించే ఆలోచన ఉండకపోవచ్చు. ఒకవేళ హర్షిత్ రానాను ఆడించాలనుకుంటే కుల్దీప్ బెంచ్ కు పరిమితం చేయొచ్చు. కుల్దీప్ ను కొనసాగిస్తే హర్షిత్ రాణా ప్లేయింగ్ 11 లో చోటు దక్కకపోవచ్చు. బ్యాటింగ్ లో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చు. బ్యాటింగ్ ఆర్డర్ లో ఓపెనర్లుగా రోహిత్ శర్మ, గిల్ ఇన్నింగ్స్ ఆరంభిస్తారు. కోహ్లీ మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తాడు. శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ వరుసగా నాలుగు, ఐదు స్థానాల్లో బ్యాటింగ్ కు వస్తారు.ఆల్ రౌండర్లుగా హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ తుది జట్టులో ఉండడం ఖాయం. వీరు ముగ్గురు జట్టులో ఉండడం వలన బ్యాటింగ్ డెప్త్ ఉంటుంది. 8 వ స్థానం వరకు భారత్ బ్యాటింగ్ దళం బలంగా ఉంటుంది. మరోవైపు ఆస్ట్రేలియా ఆఫ్ఘనిస్తాన్ తో ఆడిన జట్టులో ఒక్క మార్పుతో బరిలోకి దిగుతుంది. గాయపడిన షార్ట్ స్థానంలో జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్ జట్టులో చేరనున్నాడు.

**తుది జట్లు(అంచనా)**





**భారత్:**
రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ , శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, మహ్మద్ షమీ, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి.

**ఆస్ట్రేలియా:**
జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ (కెప్టెన్), మార్నస్ లాబుస్చాగ్నే, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), అలెక్స్ కారీ, గ్లెన్ మాక్స్‌వెల్, బెన్ డ్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా, స్పెన్సర్ జాన్సన్.

# కేకేఆర్‌కు కొత్త కెప్టెన్ వచ్చేశాడోచ్!

### కెప్టెన్ గా అజింక్య రహానేను ఎంపిక చేసిన కోల్‌కతా
### వైస్ కెప్టెన్ గా వెంకటేశ్ అయ్యర్ నియామకం
### ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా యాజమాన్యం ప్రకటన



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 సీజన్ కు సంబంధించి కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఫ్రాంచైజీ తమ జట్టుకు సారథిని ప్రకటించింది. కెప్టెన్ గా అజింక్య రహానేను ఎంపిక చేసింది. అలాగే వైస్ కెప్టెన్ గా వెంకటేశ్ అయ్యర్‌ను నియమించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా టీమ్ మేనేజ్ మెంట్ కీలక ప్రకటన చేసింది. "అజింక్య రహానే లాంటి సీనియర్ ప్లేయర్ అనుభవం జట్టును ముందుండి నడిపించడంలో సహాయపడుతుంది. అతనికి, కేకేఆర్‌లో చాలా కాలంగా కొనసాగుతున్న వెంకటేశ్ అయ్యర్ వైస్ కెప్టెన్‌గా తోడ్పాటు అందిస్తాడు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో మేము మరోసారి తప్పకుండా టైటిల్ గెలుస్తామని భావిస్తున్నాం" అని కేకేఆర్ సీఈఓ వెంకీ మైసూర్ పేర్కొన్నారు. ఇక గతేడాది శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో కేకేఆర్ జట్టు ఐపీఎల్ టైటిల్ గెలిచిన సంగతి తెలిసిందే. అయితే, ఈసారి అతడిని కోల్‌కతా అంటిపెట్టుకోలేదు. దాంతో వేలంలో శ్రేయస్‌ను పంజాబ్ కింగ్స్ దక్కించుకొని సారథ్య బాధ్యతలు అప్పగించింది. ఇక రహానే గతంలో రాజస్థాన్ రాయల్స్, రైజింగ్ పుణే సూపర్ జాయింట్స్ జట్లకు సారథిగా వ్యవహరించాడు. ఆ అనుభవం కేకేఆర్‌కు ఉపయోగపడనుంది. అలాగే ప్రస్తుతం ముంబయి రంజీ జట్టుకు కూడా అతడే కెప్టెన్‌గా కొనసాగుతున్న విషయం తెలిసిందే. అందుకే కోల్‌కతా ఫ్రాంచైజీ యాజమాన్యం రహానే అనుభవాన్ని వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుని ఉంటుందని అర్థమవుతోంది.

### వైట్‌లో గార్జియస్ కావ్యా థాపర్ విజన్



# ఎన్టీఆర్ మళ్ళీ తగ్గాడు



యంగ్ టైగర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్ పై ఇండస్ట్రీలో భారీ అంచనాలు ఉన్నాయి. 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్ బస్టర్లతో నేషనల్ వైడ్ ఫాలోయింగ్ సంపాదించుకున్న ప్రశాంత్, ఇప్పుడు ఎన్టీఆర్‌తో కలిసి మరింత మాస్ యాక్షన్ ఎంటర్టైనర్‌ను తెరకెక్కించబోతున్నారు. ఇది స్టైలిష్ మేకింగ్, హై వోల్టేజ్ యాక్షన్ ఎపిసోడ్స్ కలిగిన భారీ పాన్ ఇండియా సినిమా కానుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ ఎనౌన్స్ అయినప్పటి నుండి లుక్, కథ గురించి అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

ఈ సినిమాకి సంబంధించిన కాన్సెప్ట్, బడ్జెట్ విషయాలను గమనిస్తే, ఇది మామూలు సినిమా కాదని అర్థమవుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ భారీ స్థాయిలో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. లేటెస్ట్ టాక్ ప్రకారం, ఈ సినిమా కోసం 350-400 కోట్ల మధ్య బడ్జెట్ కేటాయించినట్లు తెలుస్తోంది. యాక్షన్ పార్ట్, విజువల్ ఎఫెక్ట్స్ హాలీవుడ్ రేంజ్‌లో ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. కథ నార్త్ ఈస్ట్ మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుందని, డార్క్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్ర గతంలో ఎన్నడూ చేయని విధంగా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. హీరో క్యారెక్టర్ డిజైన్ విషయానికి వస్తే, ప్రశాంత్ నీల్ తన మార్క్ మాస్ మేనరిజం పక్కాగా ఫాలో అవుతాడు. ఎన్టీఆర్ ఇప్పటివరకు తన కెరీర్‌లో ఇలా కనిపించలేదని, అతని లుక్, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులను మరో లెవెల్‌కు తీసుకెళ్లేలా ఉంటుందని టాక్. ఈ సినిమా ఎన్టీఆర్ కెరీర్‌లో 'కంప్లీట్ ట్రాన్స్‌ఫర్మేషన్ మూవీ' అనే రేంజ్‌లో ఉండబోతుందని అంటున్నారు. ఈ సినిమాలో పాత్ర కోసం ఎన్టీఆర్ ఏకంగా 14 కిలోల బరువు తగ్గినట్లు సమాచారం. గతంలో 'యమదొంగ' కోసం రాజమౌళి చెప్పినట్టుగానే ఎన్టీఆర్ తన బరువును భారీగా తగ్గించి కొత్త లుక్‌లో కనిపించారు. ఇప్పుడు అదే విధంగా, ప్రశాంత్ నీల్ కోసం మళ్లీ ఎన్టీఆర్ బరువు తగ్గినట్లు తెలుస్తోంది. ప్రశాంత్ విజువలైజ్ చేసిన పాత్రకు పూర్తి న్యాయం చేయడానికి ఎన్టీఆర్ తన బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్‌పై బాగా కేర్ తీసుకున్నట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ ట్రైనింగ్, స్ట్రిక్ట్ డైట్ ఫాలో అవుతూ 14 కేజీలు తగ్గి, మేకోవర్ అయ్యాడట. ఈ సినిమాలో ఎన్టీఆర్ రెండు విభిన్నమైన షేడ్స్‌లో కనిపించబో తున్నారని టాక్. ఒకటే పాత్రలో డ్యూయల్ షేడ్స్‌తో ఆకట్టుకునేలా ప్రశాంత్ స్క్రిప్ట్‌ను డిజైన్ చేశాడని తెలుస్తోంది. ఒక షేడ్‌లో ఎన్టీఆర్ చాలా సింపుల్‌గా కనిపించగా, మరో షేడ్‌లో మాత్రం పూర్తి రఫ్ %డ% ఇంటెన్స్ లుక్‌లో ఉండనున్నారని సమాచారం.ఁఈ సినిమా షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైందని సమాచారం. ఫస్ట్ షెడ్యూల్ పూర్తయిందని, రెండో షెడ్యూల్‌కు ప్రిపరేషన్స్ జరుగుతున్నాయని టాక్. మేకర్స్ ఈ సినిమాను 2026 సంక్రాంతికి విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. జనవరి 2026లో ఈ పాన్ ఇండియా మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. షూటింగ్ పూర్తయిన తర్వాత భారీ ప్రమోషన్స్‌కు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది.

### రాశి ఖన్నా యొక్క అద్భుతమైన క్లిక్‌లు



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com